ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-2, (April,May&June), 2026

# రైతు కథలు – చిత్తూరు జిల్లా వ్యవసాయంలో మహిళల భాగస్వామ్యం

**Anasuyamma Maddipatla**
Academic Consultant, SV University ,Tirupati-517502
(Research Scholar in Telugu Department Dravidian University Kuppam)
Mobile Number-9494064618,anasuya2venu@gmail.com

Article Received: 09/04/2026
Article Accepted: 11/05/2026
Published Online: 13/05/2026
DOI:10.53414/Sahithyatharangini.2025.3243

Abstract

భారతీయ వ్యవసాయం దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక. వ్యవసాయంలో మహిళల పాత్ర చాలా ముఖ్యమైనది. సమాజ జీవన విధానంలో వ్యవసాయం ఒక ముఖ్యమైన ఆధారం. ప్రకృతి తో సన్నిహిత సంబంధం కలిగి, సంప్రదాయ జ్ఞానంపై ఆధారపడి సాగించే వ్యవసాయంలో మహిళలు విత్తనాల సేకరణ, పంటల సాగు, నాట్లు వేయడం, కలుపు తీయడం,పంటకోత, ధాన్య నిల్వ, విత్తనాల సంరక్షణ, సేంద్రియ ఎరువుల తయారీ, మిశ్రమ పంటల సాగు మొదలగు పద్ధతులలో మంచి నైపుణ్యం కలిగి వుంటారు. వీటితో పాటు అటవీ ఉత్పత్తుల సేకరణలో వీరి పాత్ర అమోఘం.వీరు నేల ఆరోగ్యాన్ని కాపాడడంతో పాటు ఆహార భద్రతకు దోహదం చేస్తారు. వ్యవసాయంలో మహిళల శ్రమ ప్రధానమైనది. అయినప్పటికీ వారి కృషికి తగిన గుర్తింపు రావడం లేదు. వారు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వారి అభివృద్ధికి పాటుపడడం ఎంతో ఉత్తమం.

**Key words:** వ్యవసాయం, ప్రకృతి, సాగు, మహిళలు

**పరిచయం**:-" రైతు లేనిదే రాజ్యం లేదు,పంట లేనిదే ప్రాణం లేదు"

"అన్నం పెట్టే చేతులు రైతువే,ఆ చేతులకు మొక్కాలి మనం"

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-2, (April,May&June), 2026

"భూమిని నమ్ముకున్న బిడ్డ రైతు,దేశానికి అన్నంపెట్టే దేవుడు రైతు"

భారత దేశానికి వెన్నెముక వ్యవసాయం. మన దేశంలో 80 శాతం ప్రజలు గ్రామాల్లో నివసిస్తు వున్నారు. వీరి ప్రధాన వృత్తి వ్యవసాయం. వ్యవసాయం సజావుగా నిర్వహించేందుకు మహిళల భాగస్వామ్యం ఎంతో అవసరం. గ్రామాల్లో వుండే వారిని జానపదులు అంటారు. సాదారణంగా గ్రామాలకు లేదా పల్లెటూరి సొంప్రదాయాలకు సంకేతం, జానపద గీతాలు లేదా పాటలు , వ్యవసాయ పనుల్లో తలమునకలైనపుడు ఆ కష్టాల ని మరచి పోవడానికి జానపద గీతాలు పాడుతూ వుంటారు వసాయంలో మహిళల భాగస్వామ్యం చాలా ముక్యమైనది

**వ్యవసాయం** :- వ్యవసాయంలో మహిళలు ప్రధాన పాత్ర పోషిస్తారు. ఉదాహరణకు నాట్లు వేయడం, కోతలు కోయడం, కలుపు తీయడం, ధాన్య స్రుద్ధి, మొ|| మహిళలు వ్యవసాయ పనుల్లో చురుకుగా పాల్గొంటూ, కుటుంబ అర్థిక వ్యవస్థకు అండదండగా నిలుస్తున్నారు. సాంప్రదాయ వ్యవసాయ పనుల్లో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారు.అంతే కాకుండా పశుపోషణ, గృహ నిర్వహణను కూడా సమర్థవంతంగా చూసుకుంటున్నారు. గ్రామీణ మహిళలు వ్యవసాయానికి వెన్నెముకగా నిలుస్తూ, సాంప్రదాయ వ్యవసాయ పద్ధతులను సజీవంగా ఉంచుతున్నారు. వ్యవసాయం, వ్యవసాలు ఆదారిత పనులు మహిళలు లేనిదే ముందుకెళని పరిస్థితి అంటే వ్యవసాయంలో మహిళది ఎంత పెద్ద పాత్రో మనకు చెప్పకనే తెలుస్తుంది.

**మహిళల భాగస్వామ్యం - ముఖ్యాంశాలు :-**

క్షేత్రస్థాయి పనులు :- పొలంలో విత్తనాలు చల్లడం, నారుమళ్ళు సిద్ధం చేయడం, కలుపు తీయడం, మరియు పంట కోతలలో మహిళలు అత్యధికంగా పాల్గొంటారు. విత్తనాలకు వేరుచేయుట,కలుపు మొక్కలను వేరుచేయుట మందులను చల్లడం మొదలైన పనులను అలవోకగా చేయగల సత్తా మహిళలకు వెన్నతో పెట్టిన విద్య.

ఆర్థిక బాధ్యత :- వ్యవసాయ పనులతో పాటు కూలీ పనులకు వెళ్ళడం ద్వారా కుటుంబానికి అదనపు ఆదాయాన్ని సమకూరుస్తారు .వీటితో పాటు అడవి ఉత్పత్తులను సేకరణ చేసి అమ్మడం, పాలు, పాడి పరిశ్రమలలో మహిళల పాత్ర కీలకం ఇలా చిన్న రైతులకు స్థిరమైన ఆధార వనరుగా మారి కుటుంబ అర్థిక అభివృద్ధికి తోడునీడగ నిలబెట్టిన వారవుతారు.

కరువు ప్రభావం :- చిత్తూరు వంటి కరువు పీడిత ప్రాంతాలలో వ్యవసాయ గిట్టుబాటు కానప్పుడు మహిలలు కుటుంబ కోసం ప్రత్యామ్నాయఉపాధి మార్గాలను ఎన్నుకుంటారు.

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-2, (April,May&June), 2026

ప్రకృతి వ్యవసాయం:- చిత్తూరు జిల్లాలో మహిళా రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపుతున్నారు. ఉదాహరణకు బైరెడ్డి పల్లె మండలం కడతపల్లి గ్రామానికి చెందిన వరలక్ష్మి అనే మహిళ గత 6 సం||రాలుగా తన పొలంలో 20 రకాల అంతర, బాహ్య పంటలను సాగు చేస్తూ ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నారు.

ఆర్థిక స్వయం ప్రతిపత్తి,:- పొదుపు సంఘాల ద్వారా మహిళలు తక్కువ వడ్డీకి ఋనాలు పొంది, వ్యవసాయ పెట్టుబడులకు. వాడుకుంటున్నారు. ఇది వారిని ఆర్థికంగా బలోపేతం చేస్తుంది.

చిత్తూరు జిల్లాలోని మహిళలు వ్యవసాయాన్ని కేవలం వృత్తిగానే కాకుండా ఒక జీవన విధానంగా మలచుకోవడంలో ఎంతో ముందుండి ఇతర ప్రాంతాల మహిళా రైతులకు ఆదర్శంగా వుండడం ఆనందకరమైన విషయం.

చిత్తూరు జిల్లాలో ప్రధాన పంటలు :- జిల్లాలో ప్రధానంగా వేరుశనక అత్యధిక విస్తీర్ణంలో సాగు చేయబడే ప్రధాన ఆహార పంట. అలాగే వరి, రాగి, జొన్నలు, సజ్జలు, ఉలవలు, అలసందలు, , కందులు, ఆముదాలు,పెసలు మొ||

నీటిపారుదల : ఇక్కడ పంటలు ఎక్కువగా వర్షాధారితమైనవి.బావులు, చెరువులు మరియు బోరు బావులపై ఆధారపడి ఉంటాయి. ఇక్కడ రైతులందరు ఎక్కువ వర్షాల మీద ఆధారపడి జీవిస్తున్న వారే.ఆధునిక వ్యవసాయంలో అనేక రకాల సాంకేతిక పద్ధతులను ఉపయోగించు కుంటున్నారు. నీటి ఎద్దడిని తట్టుకోవడానికి ఇపుడు ఆధునిక పద్ధతులను అవలంబిస్తున్నారు. ఈ పరికరాల కొనుగోలుకు ప్రభుత్వం రాయితీలు ఇస్తున్నారు .

ఉద్యానవన పంటలు : - పండ్ల తోటలకు ఈ ప్రాంతం చాలా పెరుగాంచింది. ముఖ్యగా మామిడి తోటలు విస్తారంగా ఉన్నాయి. అలాగే టమోటా, మిరప ,వంకాయ,బెండ , , నేరేడు,సపోట ,పూలతోటలు మొదలైన వంటి కూరగాయల సాగు కూడా అధికంగా జరుగుతుంది.

పాడి పరిశ్రమ: - వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమ ఇక్కడి రైతులకు ప్రధాన ఆదాయ వనరు. రాష్ట్రంలో పాలు ఉత్పత్తి చేసే ప్రాంతాల
లో ఇది కుండా ఒకటి

పట్టు పరిశ్రమ :- ఇక్కడి వాతావరణం పట్టు పురుగుల పెంపకానికి అనుకూలంగా ఉండటంతో మల్బరీ సాగు మరియు పట్టు గూళ్ళు ఉత్పత్తిపై మహిళా రైతులు ఆసక్తి చూపుతున్నారు.

పూలసాగు :- కుప్పం పరిసర ప్రాంతంలో పూల సాగుకు కు వాతావరణం అనుకూలంగా వుండడంతో మహిళా రైతులకు ప్రధాన ఆర్థిక వనరుగా ఉంది. అందుకే ఇక్కడి మహిళలకు జీవనోపాధి కోసం ఇది కీలక పాత్ర . పోషిస్తున్నది . కనకంబరాలు, మల్లెలు, బంతిపూలు,మొల్ల లు మొలు||నవి సాగు చేస్తున్నారు.

పద్ధతి :- తూర్పు చిత్తూరు మండలాల్లో వరి - వేరుశనగ పంటల చక్రం అనుసరిస్తే మరి కొన్ని మద్యప్రాంతం మండలాలో

, ఒక సెజను వరి, తర్వాల్ చెరుకు సాగు చేయడం ఆచారం.

ఇక్కడ ఎర్ర నేలలు ఎక్కువుగా వుండడం వల్ల తక్కువ నీటితో పండే చిరు ధాన్యాలను జానపదులు సంప్రదాయ బద్ధంగా పండిస్తారు. ఉదాహరణకు పెసర,జొన్న,మొక్కజొన్న తదితరవి.

ముగింపు :- వ్యవసాయంలో మహిళల భాగస్వామ్యం లేనిదే వ్యవసాయ రంగం కుంటుపడుతుంది అని చెప్పవచ్చు . వ్యవసాయం మూడు పువ్వులు ఆరు కాయలు గా వర్ధిలాలి అంటే ప్రభుత్వం ఇంకా అనేక పథకాలు ఇవ్వాల్సిన అవసరం ఉంది.రైతుల పాలిట ప్రకృతి వైపరీత్యం,కరువు,తుఫానులు మరి యు వరదలు శాపంగా మారుతున్నాయి. ప్రస్తుతం మహిళల కృషికి విలువ లేదు.దానిని గుర్తించి వారిని ప్రోత్సహించాలని కోరుకుంటున్నారు

రైతు మీద కొన్ని వాక్యములు - ఎండకు ఎండుతాడు,,వానకు తుడుస్తారు – అయినా అందరి కడుపు నింపుతాడు

రైతు చెమట చుక్క - మన బతుకుకు పునాది

నష్టం వచ్చినా నవ్వుతూనే మళ్లీ విత్తనం వేసే ధీరుడు రైతు

ఆకలి తీర్చే ఆయుధం నాగలి - అది పట్టే యోధుడు రైతు

విత్తనం నాటడం తెలిసిన వాడికే - భవిష్యత్తును నిర్మించడం తెలుస్తోంది

**ఉపయుక్త గ్రంథాలు**

సాకం నాగరాజు. *రైతు కథలు.*

వినోదిని. *ఒక విలన్ ఆత్మహత్య.*

డా. వి. ఆర్. రాసాని. *కొత్త జూదం.*

రెంటాల నాగేశ్వరరావు. *సేద్యం ఖరీదు…?.*